# 17

# కన్నీళ్ళు కార్చిన వ్యక్తి

## (2 రాజులు 8:7-10:36)

సొలొమోను యిలా అన్నాడు, "ఏడ్చుటకు నవ్వుటకు సమయము కలదు" (ప్రసంగి 3:4ఎ). తన ప్రజలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ప్రభువు కోరుచున్నాడు (కీర్తనలు 32:11; ఫిలిప్పీయులకు 4:4); కాని కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా దుఃఖించాలి కూడ (మత్తయి 5:4; రోమీయులకు 12:15). వాస్తవానికి కొన్ని సందర్భాల్లో సంతోషంగా ఉండడం కూడ మంచిది కాదేమో.

దేవుని ప్రజల పాప జీవితాన్ని చూచి ఆ తరువాత యెరూషలేం నాశనాన్ని చూచి యిర్మీయా ఎంతో విలపించాడు (యిర్మీయా 9:1; విలాపవాక్యములు). తన స్నేహితుడు మరణించినప్పుడు యేసు కన్నీరు కార్చినాడు (యోహాను 11:35), అంతేకాదు యెరూషలేము యొక్క దుర్దశ గురించి ఆలోచించినప్పుడు కూడ (లూకా 19:41-44), మరియు ఆయన సిలువను సమీపించినప్పుడు (హెబ్రీయులకు 5:7). పౌలు "ఎంతో కన్నీరు విడుచుచూ" (2 కొరింథీయులకు 2:4) కొరింథీయులకు వ్రాశాడు.

ఈ పాఠ్యాంశాన్ని పరిచయం చేస్తున్నప్పుడు "ఆ దైవజనడు ... కన్నీళ్ళు రాల్చెను" (2 రాజులు 8:11బి) అని చదువుతాం. ఈ పాఠంలో ఎలీషా యొక్క అత్యధికమైన ప్రాబల్యాన్ని చూస్తాం: అతడు రాజకీయ ప్రాబల్యంగలవాడు, రెండు రాజ్యాల్లో అధికార చక్రం తిప్పేవాడు. కాని ఇశ్రాయేలు మీదకు వచ్చిపడే విపత్తుతో పోల్చి చూచుకున్నట్టయితే ఈ ప్రవక్తకు యిది ఏమంత పట్టిన విషయంకాదు. అతనెన్ని ప్రయత్నాలు చేసినప్పటికి, ఆ ప్రజలు, నాయకులు సైతం దేవుని పై తిరుగుబాటు చేయడం కొనసాగించారు - అది అతని హృదయాన్ని పగులగొట్టింది.

ఈ పఠనానికై ఎంపిక చేయబడిన వాక్య భాగం 2 రాజులు 8 అధ్యాయంనుండి 10వ అధ్యాయంవరకు, యిది ఎలీషా యొక్క సేవను గూర్చిన చివరి ఘట్టాలను నివేదిస్తుంది. యిది ఇశ్రాయేలు చరిత్రలో గొప్ప రక్తపాతం జరిగినకాలం. ఈ సమయంలో జరిగిన సంఘటనలు, దుర్ఘటనలు ఎలాంటి మృదువైన హృదయముగలవారినైనా కన్నీళ్ళు విడిచేలా చేస్తాయి.

### న్యాయానికి రెండు ఖడ్గాలు (8:7-10:36)

#### హజాయేలు ఖడ్గము

ఎంతో అచ్చెరువు కలిగించే మాటలతో, "ఎలీషా దమస్కునకు వచ్చెను" (8:7ఎ) అని కథను ప్రారంభిస్తుంది. ఆరాము దేశానికి దమస్కు రాజధాని నగరం, ఇశ్రాయేలుకు ఆగర్భశత్రువు. ఎలీషాను పట్టి బంధించి చంపడానికి పన్నాగాలు పన్నింది ఈ దమస్కులోనే (6:8-13) ఇప్పుడు ప్రవక్త రాజధాని నగరంలోనికి ఎంతో సాహసముతో ప్రవేశిస్తున్నాడు.

అతనక్కడ ఎందుకువున్నాడు? బహుశ నయమానును కలిసి, అతడు చేసిన తీర్మానానికి

నమ్మకంగా కట్టుబడియుండాలని ప్రోత్సహించడానికై యుండవచ్చు (5:15, 17). కాని అతని ముఖ్యమైన ఉద్దేశమేమంటే, దేవుడు తనకు ఎంతో కాలం క్రితం యిచ్చిన బాధ్యతను నిర్వర్తించడానికి. ఎలీషా కంటే ముందున్న ఏలీయాతో హోరేబు పర్వతముమీద **ప్రభువు** యిలా చెప్పియున్నారు,

> ... నీవు మరలి అరణ్యమార్గమున దమస్కునకు పోయి దానిలో ప్రవేశించి సిరియ దేశముమీద హజాయేలునకు పట్టాభిషేకము చేయుము; ఇశ్రాయేలువారిమీద నింషీకుమారుడైన యెహూకు పట్టాభిషేకము చేయుము, నీకు మారుగా ప్రవక్తయైయుండుటకు ఆబేల్మెహోలావాడైన షాపాతు కుమారుడైన ఎలీషాకు అభిషేకముచేయుము. హజాయేలు యొక్క ఖడ్గమును తప్పించుకొనువారిని యెహూ హతముచేయును; యెహూ యొక్క ఖడ్గము తప్పించుకొనువారిని ఎలీషా హతము చేయును (1 రాజులు 19:15-17).

మన పాఠ్యసరళిలో మొదటి పాఠంలో ఏలీయాకు యివ్వబడిన పనిలోని మూడవ భాగాన్ని నిర్వహించడం మనం చూచాము: ఎలీషాను పరిశుద్ధ సేవకు ప్రత్యేకించడం. మొదటి రెండు భాగాలను ఏలీయా ఎందుకు నిర్వర్తించలేక పోయాడు? వాస్తవానికి, అతని పరిచర్య కాలంలో హజాయేలునకు గాని యెహూనకు గాని పట్టాభిషేకము చేయడానికి సరైన అనుకూల పరిస్థితులు లేవు. ఈ బాధ్యత ఎలీషా భుజస్కందాల పైనవుంచబడింది. మొట్ట మొదటి ఆజ్ఞ ఏమంటే, "నీవు మరలి అరణ్యమార్గమున దమస్కునకు పోయి ... హజాయేలునకు పట్టాభిషేకము చేయుము" (1 రాజులు 19:15). ఆ ఆజ్ఞను అనుసరించడానికి అదునైన సమయం లభించింది - అందుకు ఎలీషా దమస్కునకు ప్రయాణమైయ్యాడు.

ఆ సమయంలో, "సిరియా రాజైన బెన్హదదు రోగియైయుండెను" (2 రాజులు 8:7బి). మరి అతనికి ఏ రోగమొచ్చిందో మనకు తెలుపలేదు. అది ఎలాంటి రోగమోగాని - ప్రాణాంతకమైనది.

ఒక వర్తమానికుడు రాజునకిలా వర్తమానం పంపించాడు, "దైవజనుడైన అతడు యిక్కడికి వచ్చియున్నాడు" (8:7సి). గతంలో, రాజు ఎలా చెబుతుండేవాడంటే, "ఎలీషాను బంధించండి - అతని తల నరికి తీసికొనిరండి!" ఇప్పుడైతే, యుద్ధ ప్రణాళికలు వేయడానికి అంత ధైర్య సాహసాలుగల సేనానాయకుడు కాదు. ఇప్పుడు రోగిగాయున్న ముసలివాడతడు. వృద్ధాప్యమనేది సహజంగా ఒకరి దృక్పథాన్ని మార్చివేస్తుంది (కీర్తనలు 119:71).

మహాత్కార్యాలు చేయగలసత్తా ఎలీషాకు ఉన్నదన్న విషయం రాజుకు బాగా తెలుసు; గతంలో అనేకసార్లు వారతన్ని ఆటంకపరచారు (2 రాజులు 6:8-23). అంతేగాక నయమాను కూడ అనేకసార్లు తన స్వస్థతను గూర్చిన సాక్ష్యం తప్పక వారికి తెల్పియుంటాడు; అతడే ప్రత్యక్షసాక్షిం కూడ. రాజు తనకు నమ్మక బటుడైన హజాయేలును పిలిచాడు (ఏలీయాకు దేవుడు ఎరుకపరచినవాడతడే). అతడు హజాయేలుతో యిలా అన్నాడు: "నీవు ఒక కానుకను చేత పట్టుకొని దైవజనుడైన అతనిని ఎదుర్కొనుమనెను" (8:8ఎ).

యింతకు ముందు నయమాను ద్వారా ఎంతో విలువైన బహుమానాలను రాజు పంపియున్నాడు; యిప్పుడైతే తనే తన బహుమానాల్ని పంపిస్తున్నాడు. ఆచరణనుబట్టి - యిలాంటి బహుమానాలు పంపించడమనేది, అన్యదేవుళ్ళను శాంతిపరచడానికి వాడతారు. వాస్తవానికి యిలాంటి బహుమానాలు అబద్ధ ప్రవక్తలకు, అబద్ధ యాజకులకు యివ్వబడే

లంచాలు అని చెప్పాలి: ఒక వేళ పెద్ద బహుమానం గనుక యిస్తే యిచ్చినవారికి యింకా పెద్ద మేలు జరుగబోతుందని "జోష్యం" చెప్పబడుతుంది. ఈ పైన రాజు యొక్క బహుమానాన్ని గురించి చదువుతుంటే, ఒకవేళ నయమాను గేహజీ యొక్క నివేదన (అబద్ధం) గుర్తుచేయడం, అంటే ఎలీషా ఎలాగైనా అలాంటి బహుమానాలను తీసుకుంటాడు అనడానికి సూచన.

"ఈ రోగముపోయి బాగుపడుదునా?" (8:8బి) అని ఎలీషా ద్వారా "ప్రభువు దగ్గర విచారించమని" రాజు హజాయేలుతో చెప్పెను. బహుశ అప్పటికే తన దేవుళ్ళను పాలకుడు విచారించి యుంటాడు (5:18) కాని అతనికి ఎలాంటి సంతృప్తి కలుగలేదు.

మహా అద్భుతమైన బహుమానం సేకరించబడింది: "దమస్కులోనున్న మంచి వస్తువులన్నిటిలో నలువది ఒంటెల మోతంత కానుక" (8:9). దమస్కు గొప్ప వాణిజ్య కేంద్రం. అది ఐగుప్తు, ఆసియా మైనర్, మెసపటోమియాల మధ్య అతి విలువైన వస్తువులతో వాణిజ్యం కొనసాగుతుంది: విలువైన లోహాలు, మంచి దుస్తులు, చేతిపనులతో తయారైన నగిషీ వస్తువులు యింక సమాగ్రవగైరా, అతిశ్రేష్ఠమైన ఆహార పానీయాలు; యింకాయెన్నెన్నో. ఆ బహుమానల విలువ, మనసును దోచివేసే వైషిష్ఠత వర్ణించనలవికాదు. కాని ఎలీషా ఆ బహుమానాలు స్వీకరించాడా అన్నదానికి ఏలాంటి ఆధారం లేదు.

ఎలీషా ఆచూకి కనుకొన్నాడు హజాయేలు (8:9ఎ). "అతడు అతని కెదురుగా నిలిచి యిలా అన్నాడు 'నీ కుమారుడును సిరియా రాజైన బెన్హదదు – నాకు కలిగిన రోగము పోయి నేను బాగూపడుదునా లేదా అని నిన్నడుగుటకు నన్ను పంపెను' " (8:9సి). "నీ కుమారుడు" అనేది ఎంతో గౌరవమర్యాదలతో కూడినది, అంటే అది ఆధారపడియున్నాడని అర్థమిస్తుంది.

యిక్కడ ఎలీషా యిచ్చిన జవాబు, పండితులను చలించివేస్తుంది, "నీవు అతనియొద్దకు పోయి – నిశ్చముగా నీకు స్వస్థత కలుగువచ్చునని చెప్పుము. అయినప్పటికిని అతనికి అవశ్యముగ మరణము సంభవించునని యెహోవ నాకు తెలియజేసెనని నాతో చెప్పెను" (8:10). ఎలీషా యిలా అనడంలో అర్థమేమి? బర్టన్ కాఫ్మేన్ మాటలను బట్టి ఆ మాటలోని చివరి భాగం అది "**ప్రభువునుండి**" అని చెప్పబడింది. కాని మొదటి భాగం కాదు,[2] అతడే ముగించినట్లుగానే (యితరులు కూడ అదే ముగింపుకు వస్తున్నారు), ఈ వాక్యంలో మొదటి భాగం చూసినట్టయితే హజాయేలు రాజుకు చెప్పబోయే అబద్ధ సంగతి ఎలీషాకు ముందుగానే తెలుసునని అర్థమవుతుంది. ఎలీషా మాటలను యిలా విశదీకరించవచ్చు: "నీవైతే నీ విధానంలో వెళ్ళి రాజుతో అతడు బాగుపడతాడని మామూలుగా చెప్పుము – నీవు ఉద్దేశించిన లాగానే – కాని అతడు తప్పక చస్తాడని **ప్రభువు** నాకు చూపించాడు."

యింకొక అవకాశం కూడ ఉన్నది (అంటే యితర రచయితలు, నేను కూడ అనుకోండి), "నేను కోలుకుంటానా ..." అనే ఈ ప్రశ్నకు ఎలీషా యొక్క జవాబు ఏమనగా, "ఔను మరియు కాదు": "ఔను నీవు బాగుపడతావు ఎందుకంటె నీ రోగం అంత భయంకరమైనది కాదు, ఒక వేళ నీ భాద అంతా అదైనట్టయితే, నీవు బ్రతుకుతావు. ఏదేమైనప్పటికి దీనికి 'కాదు' అని జవాబు యివ్వవలసివస్తుంది ఎందుకంటే నీవు చస్తావని **ప్రభువు** చెప్పినాడు." "అంటే, యింకో విధంగా చెప్పాలంటే నీ రోగం ప్రాణాంతకమైంది కాదు, గాని రాజుయొక్క జీవితం అంతమైపోతుంది."[3]

11 వచనం చూచినట్టయితే దాంట్లో మరొక అంతరార్థమును మనం కనుగొంటాం.

వాక్యం యిలా అంటుంది, "హజాయేలు ముఖము చిన్నబోవునంతవరకు ఆ దైవజనుడు అతని తేరి చూచుచు" ఉన్నాడు (8:11బి). యిక్కడ "అతడు" అనేది ఎవరికి చెందుతుందో తెలియదు. కొందరంటారు "అతడు" అనేది ఎలీషాకు చెందిందని. మరికొందరంటారు అది హజాయేలుకు చెందిందంటారు. కొందరంటారు ఆ మొదటి "అతడు" అనేది హజాయేలుకు చెందినది అని నిశ్చయంగావున్నారు, రెండవది, "అతడు" అనేది ఎలీషాను గురించి చెబుతుందంటారు (NCV చూడండి). కొందరంటారు "అతడు" అనేది యిద్దరికి చెందినదంటారు. అటు ఎలీషా యిటు హజాయేలు, నా ఎంపిక ఏమంటే ఆ మొదటిదే. CJB యిలా అంటుంది, "అప్పుడు ఆ దైవ జనుడు [ఎలీషా] తన దృష్టి అతనిమీద [హజాయేలు మీద] ఎంతో తత్తరపాటు కలుగునంతవరకు ఉంచాడు."

బహుశ క్రమం యిలా ఉండవచ్చు: బెన్హదదు మరణిస్తాడు అని **ప్రభువు** చెప్పినట్టు ఎలీషా హజాయేలుతో చెప్పినాడు. అన్న తరువాత కొంత సేపటికి హజాయేలుకు ముఖంలోకి సూటిగా చూచాడు, ఎందుకంటే రాజు ఎలా చస్తాడో హజాయేలుకు బాగా తెలుసు కాబట్టి. ఔను హజాయలు రాజును హతమార్చడానికి పన్నాగాలు పన్నియున్నందున, ఆ మాటలకు ఉలిక్కిపడి ప్రవక్త కళ్ళలోకి సూటిగా మాట్లాడ్డం మానేశాడు.

ఆ రాజు చస్తాడు అని ఎలీషా చెప్పాడు కాబట్టి, దీనికి ఎలీషా (మరియు దేవుడు) కారకులంటారు. బెన్హదదు నిశ్చయంగా చస్తాడు అన్న విషయం దేవునికి నిశ్చయంగా తెలుసు (8:10). హజాయేలు చేయబోవు నీచకార్యాల గురించి కూడ ఆయనకు తెలుసు (8:12), మరియు ఆయన ఎలీషాతో ఈ రెండు సంఘటనలను గూర్చి ప్రకటించునట్టుగా కూడా చేశాడు. అంటే, దేవుడు, ఎలీషాలు ఈ దుష్ట కార్యానికి కారకులు అని కాదు లేదా అలా చేసేవారు బాధ్యులు కాదని కూడ కాదు (ఆమోసు 1:3–5 చూడు). యింతకు ముందు పాఠంలో, ఒక వ్యక్తి చేసిన విషయాన్ని మీకు స్పష్టం చేశాను, అదేంటంటే ఒక వ్యక్తి యిష్టంలేకుండ, అతనికి తెలియకుండ చేసిన కార్యాన్ని గురించి, యిదేవిధంగా ఒక వ్యక్తి అవతలి వ్యక్తి యొక్క యిష్టంలేకుండ ఏదైనా చేయగలడు అన్న విషయం సర్వజ్ఞుడైన దేవునికి బాగా తెలుసు.

ఎలీషా, హజాయేలులు ఒకరి ముఖాల్లోకి ఒకరు చూచుకుంటున్నారు, ఈ హజాయేలు ఇశ్రాయేలీయులకు ఏమిచేయబోతున్నాడో అన్న దృశ్యం ప్రవక్త మనసులో కదులుతుంది. ఈ సమయంలో "దైవజనుడు ఏడ్చుచున్నాడు" (8:11బి) హజాయేలు యిలా అడిగాడు, "నా యేలినవాడవైన నీవు కన్నీళ్లు రాల్చెదవేమని?" (8:12బి). ఎలీషా యిలా సెలవిచ్చాడు, "ఇశ్రాయేలువారి గట్టి స్థలములను నీవు కాల్చివేయుదువు; వారి యౌవనస్థులను కత్తిచేత హతము చేయుదువు; వారి పిల్లలను నేలకువేసి కొట్టి చంపుదువు" (12బి వచనం). యిలాంటి క్రూరమైన కార్యాలు పూర్వకాలాల యుద్ధాల్లో సహజం (2 రాజులు 15:16; హోషేయ 13:16).[4] ఈ విధంగా "హజాయేలు ఖడ్గము" ఉంటుంది (1 రాజులు 19:17). ఈలాంటి ఖడ్గము **ప్రభువును** ఎవరైతే విడనాడినారో వారి తలలపైకి లేస్తుంది, పగ తీర్చుకొంటుంది.

హజాయేలు జవాబిచ్చాడు, "కుక్కవంటివాడనగు నీ దాసుడనైన నేను యింత కార్యము చేయుటకు ఎంతటివాడను" (2 రాజులు 8:13ఎ). కొన్ని కొన్ని తర్జుమాలు హజాయేలు చెప్పినట్లు తర్జుమా చేయబడ్డాయి. హజాయేలు యిలా చెప్పినాడు, "ఈలాంటి భయంకరమైన వాటిన్ని చేయడానికి నేను (పనికిమాలిన) కుక్కనా?" (చూడు KJV; NCV) ఎలాగైనా

హజాయేలు “భయంకరమైన” కార్యాలు అనలేదు కాని “గొప్పకార్యాలు” అని అన్నాడు. యిక్కడ కుక్క అన్న మాటను చెడ్డ అర్థముతో వాడలేదు గాని, విలువలేనిది అనే అర్థముతో వాడినాడు. REB అనే తర్జుమా ఏం చెబుతుందంటే, “నేను కుక్కనేగాని, అంటే నేను ఒక అనామకుణ్ణి. ...” అస్సీరియా గ్రంథాలు హజాయేలును “అతడెవరి కుమారుడు కాదు”[5] అని చెబుతున్నాయి.

అది వింటున్న ఎలీషా తన తలూపుతూ స్పందించాడు, “నీవు సిరియామీద రాజువగుదువని యెహోవా నాకు బయలుపరచియున్నాడనెను” (8:13బి).[6] *ఈ* ఊహాత్మక వివరణను వింటున్న హజాయేలు ఎంతో సంతోషించాడు.

“ఎలీషా నీకు చెప్పినదేమని అడిగిన” (8:14ఎ) తన యజమానుని యొద్దకు హజాయేలు వెళ్ళాడు, “ఈ రోగము పోయి నేను బాగుపడుదునా” అనే ప్రశ్నకు ప్రవక్త మాత్రం దానికి “ఔను గాని – కాదుగాని” చెప్పలేదు. అయితే హజాయేలు మాత్రం “ఔను” అనే విషయాన్ని రాజునకు తెల్పినాడు: “నిజముగా నీవు బాగుపడుదువని అతడు చెప్పెననెను” (8:14బి).

ఎలీషా “కాదు” అన్న జవాబు మరుసటి రోజే నెరవేరింది: “మరునాడు హజాయేలు ముదుగు బట్ట తీసికొని నీటిలో ముంచి రాజు ముఖముమీద పరచగా అతడు చచ్చెను” (8:15ఎ). శ్వాస ఆగిన కారణంగా, యిక్కడ “కప్పబడింది” అనే మాటకు ఏం అర్థం వస్తుందంటే మొద్దు బట్ట లేక ముతక బట్ట అని అర్థం. రాజుగారి మంచంమీద దుప్పటైనా (NCV) అయియుంటుంది లేదా నేలమీద పరుచుకునే చాపైనా అయియుంటుంది. హజాయేలు రాజును హతమార్చే విధానం ఎంత చాకచక్యంగా చేశాడంటే చూచేవాళ్ళకు అతడు సహజంగా మరణించాడేమో అన్నట్లు. బెన్హదదు మరణించగానే దమస్కులో అధికారానికై పోరాటం ప్రారంభమైంది; ఎలాగైనా చివరకు ఎలీషా మాటలే నిజమైయ్యాయి: “హజాయేలు అతనికి మారుగా రాజాయెను” (8:15బి).

“హజాయేలు ఆరాముకు శక్తి ప్రభావాలుగల రాజైయున్నాడు (క్రీ.పూ. 843–796/7).”[7] ఎలీషా ముందుగా ప్రవచించి చెప్పిన సంగతులు అతడు నెరవేర్చినాడా? ఔను. తర్వాత 8వ అధ్యాయంలో అతడు ఇశ్రాయేలు రాజుపై యుద్ధం చేయడం చూస్తున్నాం (8:28; 9:14 చూడు). 10:32లో మనం చదువుతాం, “ఆ దినములలో యెహోవా ఇశ్రాయేలువారిని తగ్గించనారంభించెను. హజాయేలు ఇశ్రాయేలు సరిహద్దులలోనున్న వారిని ఓడించెను.” ఒక పర్యాయం, హజాయేలు తన సేనలను దక్షిణ ప్రాంతపు యూదా రాజ్యానికి తెచ్చాడు (12:17, 18).

దీన్ని గురించి సంక్షిప్తంగా 2 రాజులు 13లో చూస్తాం: “కాబట్టి యెహోవా కోపము ఇశ్రాయేలువారిమీద రగులుకొనగా ... సిరియా రాజైన హజాయేలు చేతికి అప్పగించెను”; “యెహోయాహాజు దినములన్నియు సిరియ రాజైన హజాయేలు ఇశ్రాయేలువారిని బాధపెట్టెను” (8:3, 22 వచనాలు). దేవుని ప్రజలు దేవునితో తమ నిబంధనను నిలుపుకోలేదు, దాని పర్యవసానం భయంకరంగా ఉంటుంది.

## యెహూ ఖడ్గము

హజాయేలునే కాదు, “నింషీ కుమారుడైన యెహూకు” పట్టాభిషేకము చేయుము అంటూ ఎలీషాకు దేవుడు ఆజ్ఞాపించాడు (1 రాజులు 19:16). **ప్రభువు** ఏమని జవాబిచ్చాడంటే

"హజాయేలు యొక్క ఖడ్గమును తప్పించుకొనువారిని యెహూ హతము చేయును" (19:17). హజాయేలు ఈ పాపపు దేశాన్ని బాహ్యంగా శిక్షించాడు, యెహూ ఆ రాజ్యాన్ని అంతరంగికంగా శిక్షిస్తాడు. యెహూను పట్టాభిషేకం చేసే బాధ్యత ఎలీషా భుజస్కందాలపై బడింది – యిక అది త్వరలోనే సంభవించబోతుంది.

2 రాజులు 8వ అధ్యాయం చివరి భాగం దక్షిణ యూదా ప్రాంతాన్ని పరిపాలించిన యెహోరాముని గూర్చిన వివరాలు అందిస్తుంది (8:16–23). యెహోరాము మరణించినప్పుడు అతనికి మారుగా అతని కుమారుడైన అహజ్యా రాజాయెను (8:24–27). ఎప్పుడైతే అహజ్యా రాజయ్యాడో అతడు తన రాజ్యంలోని దక్షిణ తరగణాల్లో బయలు ఆరాధనలు పరిచయం చేశాడు (8:26, 27; 11:18). కొంత కాలమైన తర్వాత అతడు, అతని మామ ఇశ్రాయేలు రాజైన యెహోరాముతో కలిసి రామోత్గిలాదు వద్ద హజాయేలుతో యుద్ధం చేశాడు (8:28; 9:14బి చూడు). యొర్దాను తూరు ప్రాంతంలోవున్న ఒక వ్యూహాత్మక దుర్గము (*ఎలీషా దినాల్లో, ఇశ్రాయేలు మరియు చుట్టువున్న రాజ్యాలు* అనే చిత్ర పఠమును చూడు). ఈ యుద్ధ సమయంలో యెహోరాము గాయపడ్డాడు (8:28).

అతడు కోలుకోడానికి, రాజు యెజ్రెయేలులోని శీతాకాలపు అంతఃపురానికి తీసుకొనివెళ్ళబడినాడు (*ఎలీషా దినాల్లో, ఇశ్రాయేలు మరియు అప్పుడు చుట్టువున్న రాజ్యాలు* అనే చిత్రపఠమును చూడు). యెహోరాము అతని సేనలు రామొత్గిలాదులో నిలిచిపోయారు (చూడు 9:1–4). (*ఇశ్రాయేలు దాని చుట్టుకొనియున్న రాజ్యాలు* అనే పఠాన్ని చూడండి (8:29ఎ). బహుశ అతడు తన తల్లి యెజ్రెయేలులలో ఉన్నది కాబట్టి వెళ్ళియుంటాడు [9:30]. లోకంలో సహజంగా జరిగేది అదే. మనం అనారోగ్యంతోవున్నప్పుడు తల్లి మన గురించి శ్రద్ధతీసుకొంటె ఎంత ఆదరణగా ఉంటుందో.) ఆ తర్వాత కొంత సేపటికి యెహోరామును తనిఖీ చేయడానికి అహజ్యా యెజ్రెయేలుకు వచ్చాడు (8:29బి). ఈ విధంగా యెహోరామును, అహజ్యాను శిక్షించడానికి రంగం సిద్ధపరచబడింది (2 దినవృత్తాంతములు 22:6, 7).

యెహూ పట్టాభిషేకంతో 9వ అధ్యాయం ప్రారంభమవుతుంది. ఈ అంశము గురించి పూర్తిగా చూడకముందు దీనికి సంబంధించిన పూర్వాపరాల క్రమాన్ని చూడవచ్చు. 9:25 ప్రకారం నాబోతు ద్రాక్షతోట వద్ద ఏలీయా అహాబును అతని యింటివారిని శపించినప్పుడు యెహూ అక్కడున్నాడు. ఆ సమయంలో ఏలీయాతో **ప్రభువు** యిలా అన్నాడు,

> నీవు లేచి షోమ్రోనులోనున్న ఇశ్రాయేలు రాజైన అహాబును ఎదుర్కొనుటకు బయలుదేరుము, అతడు నాబోతుయొక్క ద్రాక్షతోటలో ఉన్నాడు; అతను దానిని స్వాధీనపరచుకొనబోయెను. నీవు అతని చూచి యీలాగు ప్రకటించుము – యెహోవా సెలవిచ్చునదేమనగా – దీని స్వాధీనపరచుకొనవలెనని నీవు నాబోతును చంపితివిగదా యెహోవా సెలవిచ్చునదేమనగా – ఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీ రక్తమును నిజముగా నాకునని అతనితో చెప్పెను (1 రాజులు 21:18, 19).

ఏలీయా ఆ ద్రాక్షతోటకు వచ్చినప్పుడు, అహాబు యెహూతోను యింకా యితర అధికారులతోను కలసి తనకు క్రొత్తగా సంతరించిన భాగ్యాన్ని పర్యవేక్షించుకుంటున్నాడు (2 రాజులు 9:25). ఏలీయా రాజును చూచినప్పుడు, అతనన్నాడు, "నా పగవాడా, నీ

చేతిలో నేను చిక్కుబడితినా?" (1 రాజులు 21:20ఎ). ఏలీయా జవాబిచ్చాడు,

> యెహోవా దృష్టికి కీడు చేయుటకు నిన్ను నీవే అమ్ముకొనియున్నావు గనుక నా చేతిలో నీవు చిక్కితివి. అందుకు యెహోవా ఈలాగు సెలవిచ్చెను - నేను నీ మీదికి అపాయము రప్పించెదను; నీ సంతతివారిని నాశముచేతును; అల్పులేమి ఘనులేమి ఇశ్రాయేలువారిలో అహాబు పక్షమున ఎవరును లేకుండ పురుషులనందరిని నిర్మూలముచేతును. ఇశ్రాయేలువారు పాపముచేయుటకు నీవు కారకుడవై నాకు కోపము పుట్టించితివి గనుక నెబాతు కుమారుడైన యరొబాము కుటుంబమునకును [1 రాజులు15:28-30], మరియు అహీయా కుమారుడైన బయెషా కుటుంబమునకును [1 రాజులు16:8-22] నేను చేసినట్లు నీ కుటుంబమునకు చేయుదునని యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు యెజెబెలును గూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా - యెజ్రెయేలు ప్రాకారమునొద్ద కుక్కలు యెజెబెలును తినివేయును (1 రాజులు 21:20బి-23).

ఈ భయంకరమైన ప్రవచనానికి అహాబు యొక్క ప్రత్యుత్తరం నెరవేరడానికి కొంత ఆలస్యమైంది (1 రాజులు 21:27-29) అంతేగాని అది కొట్టిపారవేయబడలేదు.

అహాబు మరణానంతరము అతని కుమారుడైన యెహోరాము పరిపాలిస్తువుండగా యెహూ అతనికి సేవలు చేస్తూ ఒక అధికార స్థాయికి ఎదిగినాడు. అతడు బహుశ ఇశ్రాయేలు దళాలకు ఒక సేనాధిపతిగా ఉండియుండవచ్చు (2 రాజలు 9:5 చూడు; NIV). 2 రాజులు 9వ అధ్యాయం ప్రారంభంలోనే, అతడు రామొత్గిలాదులో (9:1, 2), హజాయేలుతో యుద్ధం చేయడానికి సేనలతో సంసిద్ధుడుగా ఉండడం చూస్తున్నాము (9:14).

అది యెహూను పట్టాభిషేకం చేయవలసిన సమయం, కాని ఎలీషా ఆ పని నిర్వహించడానికి రామొత్గిలాదు వెళ్ళలేదు. అతడు అక్కడకు ప్రయాణం చేయలేనంత వృద్ధాప్యంలో ఉన్నాడు అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు, కాని వాస్తవానికి అతనికి నలభై సంవత్సరాలు వయస్సుంది అంతే. ఇంకో విషయమేమంటే అతన్ని వాళ్ళు కనుక్కుంటారు అని అతనికి తెలుసు, ఈ విషయం మర్మంగా ఉంచాలని అతని ఉద్దేశం. అందువల్ల అతడు "ప్రవక్త కుమారులలో ఒకని" పంపాడు (9:1-3). బహుశ అతడు గేహజీ తర్వాత వచ్చినవాడై యుంటాడు.[8]

ఈ యౌవనస్థుడు యెహూను కనుగొని ఆ మిలటరీ నాయకులందరిలోనుండి బైటకు తీసుకొనివెళ్ళి, అతని తలమీద తైలాన్ని పోసినాడు (9:4-6ఎ). ఇశ్రాయేలు ఉత్తర రాజ్యానికి రాజు **ప్రభువు** యొక్క ప్రతినిధి ద్వారా అభిషేకించబడడాన్ని గూర్చిన వివరాలను లేఖనభాగాల్లో ప్రచురించబడింది ఇదొక్కటే. యిక ఆ ప్రవక్త శిష్యుడు యెహూకు ఒక భయంకరమైన బాధ్యతనప్పగించాడు:

> ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా - యెహోవా జనులైన ఇశ్రాయేలు వారి మీద నేను నిన్ను పట్టాభిషిక్తునిగా చేయుచున్నాను. కాబట్టి, నా సేవకులైన ప్రవక్తలను హతము చేసినదానిని బట్టియు, యెహోవా సేవకుందరిని హతము చేసిన దానిని బట్టియు, యెజెబెలునకు ప్రతికారము చేయునట్లు నీవు నీ యజమానుడైన అహాబు సంతతివారిని హతము చేయుము. అహాబు సంతతివారిందరును నశింతురు; అల్పులలోనేమి ఘనులలోనేమి అహాబు సంతతిలో ఏ పురుషుడును ఉండకుండ అందరిని నిర్మూలము చేయుము. ... యెజెబెలు పాతిపెట్టబడక యెజ్రెయేలు భూభాగమందు కుక్కలచేత

తినివేయబడును (9:6బి–10ఎ).

యెహూ తిరిగి తన తోటి అధికారుల యొద్దకు వచ్చినప్పుడు, అసలు అతని పనేంటో అన్నట్లు వారు కొంత అచ్చెరవు చెందడం జరిగింది. మొదట్లో యెహూ వాళ్ళ ప్రశ్నలకు జవాబివ్వకుండ ఎగరవేశాడు, చివరకు ఒప్పుకున్నా, " 'నేను నిన్ను ఇశ్రాయేలుమీద పట్టాభిషిక్తునిగా చేయుచున్నాని' యెహోవా సెలవిచ్చుచున్నాడని అతడు నాతో చెప్పెను" (9:12బి). యిక యితర నాయకులు, ఈ సేనాధిపతి తమ మీద క్రొత్త నాయకునిగా ఉండడాన్ని ఎంతో ఉత్తేజవంతంగా ఒప్పుకున్నారు. "రాజైన యెహూ!" (9:13బి) అంటూ గొప్ప ఆర్భాటంతో బాకావూదినారు. యెహోరాముకు ఈ విషయం తెలియజేయడానికి ఎవరూ అ పట్టణమునుండి తప్పించుకొని పోకూడదని ఖచ్చితంగా సూచనలిచ్చాడు (9:15బి). వెంటనే రథమెక్కి (9:20బి చూడు) పశ్చిమ వైపుగా, నలభై అయిదు లేక ఏబదిమైళ్ళున్న యెజ్రెయేలుకు వెళ్ళిపోయాడు (9:16).

యెహూ మరియు అతని సపరివారం యెజ్రెయేలుకు సమీపించినప్పుడు, ఒక గుఱ్ఱపు రౌతు అతనికి ఎదురుగా వెళ్ళి కలవడానికి పంపించబడ్డాడు (9:17), బహుశ యుద్ధము ఎలా జురుగుతుందో కనుక్కోడానికి. యెహూ తన తన పరివారంతో అతన్ని కలుపుకొని అతణ్ణి తన రథం మీద తీసుకెళ్ళినాడు (9:18). రెండవ గుఱ్ఱపు రౌతు కూడవచ్చాడు యిక అదే తంతు (9:19, 20). చివరకు, యెహోరాము, అహజ్యా రాజు యిద్దరు వారి రథాలపై యెహూను కలుసుకోడానికి వెళ్ళినారు (9:21ఎ). తర్వాత 21వ వచనం చివర్లో శుభ సూచకంతో ముగుస్తుంది: "వాడు యెహూను *కలవడానికి వెళ్ళినప్పుడు యెజ్రెయేలువాడైన నాబోతు స్వాస్థ్యమువద్ద అతన్ని కనుగొన్నారు*" (నొక్కి చెప్పింది నాది).

యెహూ యెహోరామును తన బాణంతో కొట్టి (9:24) మరియు తన అధిపతియైన బిద్కరును పిలిచి అతనితో యిలా అన్నాడు,

> … అతని ఎత్తి యెజ్రెయేలీయుడైన నాబోతు భూభాగమందు పడవేయుము; మనమిద్దరమును అతని తండ్రియైన అహాబు వెనుక గుఱ్ఱములెక్కి వచ్చినప్పుడు యెహోవా అతనిమీద ఈ శిక్షమోపిన సంగతి జ్ఞాపకము చేసికొనుము. అప్పుడు యెహోవా సెలవిచ్చినదేమనగా నిశ్చయముగా నాబోతు రక్తమును వాని కుమారుల రక్తమును నిన్నటి దినమున నేను చూచితిని గనుక ఈ భూభాగమందు నేను దానికి ప్రతికారము చేయుదును; ఇదే యెహోవా వాక్కు. కాబట్టి నీవు యెహోవా మాట చొప్పున అతని ఎత్తి యీ భూభాగమందు పడవేయుము అనెను (9:25, 26).

రాజైన అహజ్యా పారిపోయాడు, కాని అతడు గాయపడ్డాడు, త్వరలోనే మరణించాడు (9:27, 28).

యెహూ యెజ్రెయేలు చేరుకొనేలోగా, ఆ అధిపతి తన కుమారుని చంపినాడని ఆ దృష్టురాలైన యెజెబెలుకు వార్త చేరింది (9:30, 31). "ఆమె తన ముఖమునకు రంగు పూసికొని శిరోభూషణములు ధరించుకొని" (9:30బి). అంటే యెహూను ఆకర్షించి లొంగదీసుకోడానికి ప్రయత్నిస్తుందా? బహుశ ఆమె మంచి యవ్వనంలో లేనప్పటికి, కొంత ఆకర్షణీయంగా ఉండి యుండవచ్చు. ఏమైనప్పటి ఆమె "ఒక రాణివలె" మరణించడానికి

యిష్టపడుతుంది. ఆమె కళ్ళు మూసుకుంటే ఏ దృశ్యం కనబడుతుందంటే, తను మరణించి తన రాజ్యంలో ప్రజలను దర్శనార్ధం తన దేహం ఉంచబడడం ప్రజలంతా ఆమె సౌందర్యం గురించి శాషించడం.

యెహూ ఆ పట్టణ ద్వారంలో ప్రవేశిస్తున్నప్పుడు, ఆమె తన రాజమందిర కిటికీగుండ చూచింది, కేకవేసింది, "నీ యజమానుని చంపినవాడా, జిమ్రీ వంటివాడా"[9] (9:30సి, 31). ఆమె యెహూను "జిమ్రీ అని పిలువడానికి కారణం అతడు ఒక వ్యక్తిని సంహరించి సింహాసనాన్ని ఆక్రమించుకుంటున్నాడు కాబట్టి, యింతకు ముందు దాదాపు నలభై సంవత్సరాల క్రితం జిమ్రీ అనేవాడు చేసిన పని అదే (1 రాజులు 16:8-10). ఆమె మాటల్లో కొంత వ్యంగ్యం లేకపోలేదు: జిమ్రీ అనేవాడు ఏడు రోజులు మాత్రమే పరిపాలించాడు తర్వాత తన ప్రాణాన్నే తీసుకున్నాడు (9:15).

యింతలో అంతఃపురంలోని ప్రతి కిటికీలోనుండి అందురు తొంగి చూడడం ప్రారంభమైంది. యెహూ కేకవేశాడు, "నా పక్షమందున్న వారెవరు?" (9:32ఎ). యిద్దరు లేక ముగ్గురు భయపడిన అధికారులు తలలూపారు (9:32బి). యెహూ వారికి యిలా ఆజ్ఞాపించాడు, "దీనిని క్రింద పడద్రోయుడి" (9:33ఎ). అప్పుడు అదొక భయంకరమైన దృశ్యం చిత్రీకరించబడింది: "దాని రక్తములో కొంత గోడమీదను గుఱ్ఱములమీదను చిందెను. మరియు గుఱ్ఱములచేత అతడు దానిని త్రొక్కించెను" (9:33బి).

యిక అతనికెవ్వరు ఎదురు లేరు, యెహూ ఆ రాజనగరును తన స్వాధీనం చేసుకొని ఒక క్రొత్త రాజుగా తన మొట్టమొదటి భుజించడానికి కూర్చుకున్నాడు (9:34ఎ). బహుశ అతణ్ణి ఆ భోజనం ఎంతో సాధుపరచి (మనసును మెత్తపరచి) యుండవచ్చు, - ఎందుచేతనంటే, యెజెబెలు పనికిమాలిన దయ్యపు పనులు చేసినప్పటికి, ఆమెకు సహజమైన లాంచనాలతో సమాధి కార్యక్రమాలు జరగాలని అతను ఆలోచించాడు.[10] తన పనివారితో యిలా అన్నాడు, "ఆ శాపగ్రస్తురాలు రాజుకుమార్తె గనుక మీరు వెళ్లి దానిని కనుగొని పాతిపెట్టమని ఆజ్ఞ ఇచ్చెను" (9:34బి). యెజెబెలు సీదోనీయుల రాజకుమార్తె (1 రాజులు 16:31), యిక ఒక రాజుకుమార్తె అనిగాని, ఫలాని రాజుకు తల్లి లేక అమ్మమ్మ అనిగాని వేరేగా చెప్పేపనిలేదు.

సరే వారు యెజెబెలును సమాధి చేయడానికి వెళ్ళినప్పుడు, "వారు దానిని పాతిపెట్ట బోయిరి; అయితే దాని కపాలమును అరచేతులును తప్ప ఏమియు కనబడలేదు" (2 రాజులు 9:35); యికమిగతా దాన్ని కుక్కలు తినివేశాయి. కొందరు ఈ విషయాన్ని యిలా వల్లిస్తున్నారు. ఆ రోజుల్లోని క్రూరమైన సఫాయి వాళ్ళు (దొడ్లు కడిగేవారు). "ఆ రాణి దేహాన్ని అమాంతంగ చచ్చిన జింకని తిన్నట్టు ఈ రాణిని లొట్టలేసుకుంటూ భుజించారు" అని. అతని సేవకులు వచ్చి దీనికి సంబంధించిన నివేదికను సమర్పించినప్పుడు ఏమి జరిగిందో యెహూ గ్రహించాడు, అచ్చంగా ఏలీయాగారు ప్రసంగించిందే దుఃఖాంతమైందని:

> వారు తిరిగి వచ్చి అతనితో ఆ సంగతి తెలియజెప్పగా, అతడిట్లనెను - ఇది యెజెబెలు యెవరును గుర్తుపట్టలేకుండ యెజ్రెయేలు భూభాగమందు కుక్కలు యెజెబెలు మాంసమును తినును. యెజెబెలుయొక్క కళేబరము యెజ్రెయేలు భూభాగమందున్న పెంటవలెనుండును అని తన సేవకుడును తిష్బీయుడునగు ఏలీయా ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున యిది జరిగెను (9:36, 37).

యెజెబెలు గ్రహించిన దేమంటే, “అందమనేది శాశ్వతం కాదని” (సామెతలు 31:30; LB). ప్రలాపించేవారు ప్రలాపించి ఏడ్వడానికి ఆమె దేహం రాజనగరులోనే ఉంచబడలేదు.

ఆ విధంగా యెహూ పరిపాలన ప్రారంభమైంది. ఇరువది ఎనిమిది సంవత్సరాలు అతడు ఏలినాడు (10:36). 10వ అధ్యాయంలో చూచినట్టయితే యెహు అహాబు యొక్క సంతతిని అంతటిని సంహరించి వేయడానికిని, బయలు ఆరాధకులను రూపుమాపడానికి కంకణం కట్టుకొని నిర్వహించి ముగించాడో అన్న విషయాలు వివరించబడినవి. దీన్ని ఒక సంపూర్ణ శస్త్రచికిత్సలాగ భావించుకోవచ్చు: దేహం జీవించడానికి సహకరించే ఏ రకమైన వ్యాధి యొక్క అవశేషం పూర్తిగా తొలగించడంలాంటిది.

## నాల్గు సత్యాలు

హజాయేలు, యెహూల జీవిత కథలు రక్తంలో తడిసిన (రక్తసిక్తాలై) సందర్భాలై నిలిచాయి. దీని ద్వారా ఏలాంటి వాస్తవమైన పాఠాన్ని మనం నేర్చుకోగలం? యిక్కడ నాలుగు సత్యాలను మన హృదయానికి హత్తుకోవాలని నేను మీకు సలహాయిస్తున్నాను.

### 1. దేవుడు అన్నింటిని తన స్వాధీనములో ఉంచుకున్నాడు.

హజాయేలు, యెహూలు జీవించిన రోజుల్లో గనుక మనం జీవించియున్నట్టయితే మనం, “దేవుడెందుకు ఈలాంటివి సంభవించడానికి అనుమతించాడు” అని ఎంతో వాపోయి ఉండేవారమే. రెండవ రాజులు 8నుండి 10వ అధ్యాయాల ద్వారా చూచినట్టయితే దేవుడు తన స్వాధీనాన్ని కోల్పోయినాడా అనుకుంటే లేదు దేవుడు అన్ని పరిస్థితులను పూర్తిగా తన స్వాధీనంలో ఉంచుకున్నాడు అని అర్థమవుతుంది. హజాయేలు మరియు యెహూ లాంటి భక్తిహీనులను, న్యాయాన్ని తీర్చడానికి దేవుడు వారిని పనిముట్లుగా వాడుకున్నాడు.

మన చుట్టూ పరిస్థితులు గందరగోళంగా ఉన్నప్పుడు, దాని వెనుకవున్న ఉద్దేశమేమిటో కనుక్కోవడం ఎంతో కష్టతరమైన విషయం. ఇలాంటి సమయాల్లో మనం గుర్తుంచుకోవలసిన విషయమేమంటే, “దేవుడు అన్య జనులకు రాజైయున్నాడు” (కీర్తనలు 47:8ఎ; 22:28 చూడు). ఆయన కొన్ని రాజ్యాలను హెచ్చిస్తాడు, నాశనం కూడ చేస్తాడు (యోబు 12:23). రాజ్యాధికారుల ఆలోచనలను ఆయన వమ్ము చేసి, వారి ప్రణాళికలను చిందరవందర చేస్తాడు (కీర్తనలు 33:10). అన్నింటికంటె ముఖ్యంగా ఆయన వాగ్దానాన్ని హత్తుకొనియుండవలసియున్నది, అది ఎలాంటి కష్టమైన పరిస్థితులైనా సరే, “దేవుని ప్రేమించేవారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము” (రోమీయులకు 8:28).

అంటే పరిస్థితులు ఓహో! ఎందుకు సంభవించాయా అని ప్రతిసారి ఒకే విధంగా ఆలోచించమని నేనడంలేదు కాని ఏలాంటి దుష్ట పరిస్థితులైనా సరే ఆ పరిస్థితులనుండి మంచిని తీసుకొని రావడానికి దేవుడు సమర్థుడని ఆలోచించాలి. మనం విశ్వాసంవలన గాక కేవలం వెలిచూపువల్లనే నడుచుకోవాలంటే అంత సుళువైన పని కాదు (2 కొరింథీయులకు 5:7), కాని దేవుడు ఆయన సింహాసనం మీదవున్నాడు. అన్ని పరిస్థితులు ఆయన ఆధీనంలోవున్నాయి.

**2. దేవుని వాక్యం నిశ్చయమైనది.**

పాఠకులు తప్పక నేర్చుకోవాలని పరిశుద్ధాత్ముడు కోరుకునేదేమంటే, దేవుని వాక్యం నిశ్చయమైనది, నమ్మదగినది అని. 2 రాజులు 8నుండి 10 అధ్యాయంవరకు మనం చూచినట్టయితే దేవుని వాక్కు మరలా మరలా నెరవేరిందని. బెన్హదదు చస్తాడని ఎలీషా ఊహాత్మకంగా చెప్పినాడు (8:15). హజాయేలు ఆరాముకు రాజు అవుతాడు అని ఎలీషా వాగ్దానం చేశాడు (8:13). ఔను అన్నట్టే అయ్యాడు (8:15). హజాయేలు ఇశ్రాయేలీయులను అణచి వేస్తాడని ముందుగానే ప్రవచించాడు (8:12), ప్రవక్త చెప్పినట్లే అంతా జరిగింది (10:32, 33; 13:3, 22). నాబోతుకు జరిగిన అన్యాయాన్నిబట్టి అతని ద్రాక్షాతోటలోనే అతని ప్రత్యార్థిపై పగతీర్చుకొనబడుతుందని ఏలీయా అన్నాడు (1 రాజులు 21:19), అది అలాగే జరిగింది (2 రాజులు 9:21, 25, 26). అతని సంతతి అంతా సర్వనాశనమై పోతుందని అహబుతో ఏలీయా అన్నాడు (1 రాజులు 21:21), ఔను ఆ ప్రవచనం ఉన్నది వున్నట్టుగా జరిగింది (2 రాజులు 10:17).

వాస్తవంగా యెహూ తన వ్యాఖ్యచేసినప్పుడు కొంత అతని ఉద్దేశమెంతో మర్మంగావున్నప్పటికి, అతను సత్యాన్నే పలకడం జరిగింది, "**యెహోవా** సెలవిచ్చిన మాట లలో ఒకటియు నెరవేరకపోదు, ..." (2 రాజులు 10:10). "నేల కొరగడం" అంటే "నశించిపోవడం" లేదా "రూపుమాసిపోవడం." NIV ప్రకారం "ప్రభువు చెప్పిన ఒక్క మాటకూడ నిరర్థకు కాదు."

2 రాజులు 8–10 వరకు చూచినట్టయితే **ప్రభువు** ఏది చెప్పినాడో అది తప్పక సంభవిస్తుంది, జరుగును అని కూడ. ఎన్ని దుష్టశక్తులు అడ్డమొచ్చినా, ఆటంకపరచినా, వ్యతిరేకంగా ఎన్ని పన్నాగాలుపన్నినా దేవుని వాక్కు మాత్రం నిశ్చలమైంది, అన్ని నెరవేర్చగల్గింది. యిది ఎంతో సత్యమైన విషయం కాబట్టి దుష్టులు ఎంతో దుఃఖిస్తారు (చూడు మత్తయి 7:13, 14; 1 కొరింథీయులకు 6:9, 10; 16:22; గలతీయులకు 5:19–21). దైవభీతిగలవారు ఎంతగానో ఆనందిస్తారు, ఎందు చేతనంటే అది ఎంతో నిశ్చయమైనది కాబట్టి (యెషయా 1:18; యోహాను 14:1–3; 1 యోహాను 1:7; 3:2).

**3. పాపం యొక్క పర్యవసానం భయంకరంగా వుంటాయి.**

2 రాజులు 8–10వ అధ్యాయంవరకు చూచినట్టయితే పాపం యొక్క పర్యవసానం ఎంత భయంకరంగావుంటుందో చూడగలం. అవిధేయత మార్గాన్ని సైతానుడు ఎంతో ఆకర్షణీయంగా ఉంచుతుంది, కాని అంతంలో అది "విశ్వాసఘాతకుల మార్గము కష్టము" (సామెతలు 13:15; KJV). "ఒకని మార్గము వాని దృష్టిని యథార్థముగా కనబడును అయినను తుదకు అది మరణమునకు చేరును" (సామెతలు 16:25). మంచి ఆలోచనగల వ్యక్తి గలతీయులకు 6:7, 8ఎ: "... మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును."

దేవుడు ప్రతివారి మనసులో పాపం ఎంత భయంకరమైన పర్యవసానాలకు దారతీస్తుందో అన్న విషయాన్ని గూర్చి ఎంతో స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు ఎప్పటికప్పుడు చూపిస్తునే యున్నాడు – యిది పాపులకే కాదు, యితరులకు కూడ చూపిస్తున్నాడు. ప్రచండమైన జలప్రళయం వేలాది మంది వ్యక్తులను వారివారి కుటుంబాలను ఎలా తుడిచి

పెట్టిందో ఆలోచించండి. ఒక్కసార సొదొమా గొమొఱ్ఱల పైకి వచ్చిన విపత్తు ఎంతో భయంకరమైందో అది ఆ రెండు పట్టణాలను ఎలా సర్వనాశనం చేసిందో గమనించండి. ఐగుప్తులో ప్రథమ మగశిషువులంతా మరణించడాన్ని ఒక్కసారి ఆలోచించండి, అంతే కాదు ఐగుప్తు సైన్యాలు ఇశ్రాయేలీయులను తరుముచూ వస్తున్నప్పుడు ఆ ఎఱ్ఱ సముద్రంలో అసువులు బాయిడం ఎలా జరగిందో గురుతుంచుకోండి. హజాయేలు ద్వారా ఇశ్రాయేలును శిక్షించడం అహాబు కుటుంబం సర్వనాశనమవడం, బయలు ఆరాధికులను యెహూ శిక్షించడం, యివన్నీ చూస్తుంటే, అవిధేయతను దేవుడు ఎన్నటికి సహించడని, అంత సుళువుగా తీసుకోడని అర్థమవుతుంది.

2 రాజులు 8–10వ అధ్యాయాలు మన జీవితాలను, హృదయాలను పరిశోధించుకోడానికి మనలను కోరుతున్నాయి. మనలో పాపం, తిరుగుబాటు స్వభావం గమనించినట్టయితే మనం పశ్చాత్తాపపడి వెంటనే దేవుని వైపుకు తిరగాలి సుమా!

**4. మన హృదయాలు స్పందించాలి (తాకాలి).**

ఈ నాల్గవ సత్యం మన పాఠం యొక్క ముఖ్యాంశానికి మనలను నడిపిస్తుంది. "కన్నీళ్ళు కార్చిన వ్యక్తి." అనేక సంవత్సరాలుగా, ఇశ్రాయేలీయులు దేవునిపై తిరుగుబాటు చేశారు. **ప్రభువును** వారి త్యజించి వారివారి "దేవుళ్ళ" వైపు తిరిగినారు. వారి దుష్టత్వానికి అద్దు ఆపులేకుండపోయింది. ప్రభువు వారి మధ్యకు ప్రవక్తలను పంపి వారిని దారిమళ్ళించడానికి ప్రయత్నించినప్పుడు వారు వారిని హేళన చేసినారు, ఎంతో మందిని చంపినారు, కఠినమైన శిక్షను వారు కొనితెచ్చుకున్నారు. ఎలాగైనా ఎలీషా వారి దురదృష్టాన్ని కళ్ళారా చూచినప్పుడు (8:12), "యిదే సమయం, వారు పొందవలసిందే పొందారు" అని అతనెంతో సంతోషించలేదు: "ఆ దైవ జనుడు అతని తేరి చూచుచు కన్నీళ్లు రాల్చెను" (8:11).

ఒక క్షణం క్రితం, పాపంవలన వచ్చే పరిణామాల పర్యవసానమేమో నేను చెప్పియున్నాను. ఆ పరిణామాలు కొన్ని ఈ లోకంలోవున్నాయి (చూడు రోమీయులకు 1:27బి); రాబోవు లోకంలో మరన్నివున్నాయి (ప్రకటన 20:11–15). "ఏది విత్తుచున్నారో అది కోస్తున్న" దుష్టులు ఎంత అనుభవిస్తున్నారో ప్రత్యక్షంగా మనం చూస్తుండగా (చూడు గలతీయులకు 6:7, 8), లేదా అవిధేయులైనవారి నిత్య శిక్షను గూర్చి చదువుచుండగా (మత్తయి 7:21–23; 8:12; మార్కు 9:47, 48; ప్రకటన 21:8), మరి మన ప్రత్యుత్తరమేంటి? మనం సంతోషంగావున్నామో – లేక దుఃఖమా? ఇశ్రాయేలీయులకు ఈ లోకంలో సంభవిస్తున్న తాత్కాలికమైన శిక్షను చూచి ఎలీషా ఏడుస్తుంటే, ప్రతి రోజు మనం కలుస్తున్న, మన మధ్యవున్న వారికి సంభవించబోతున్న నిత్య శిక్షను ఆలోచిస్తే మనం యింకా ఎంతగా ఏడ్వాలో ఆలోచించారా!

సువార్తికుడు లేని సంఘమొకటుంది, అప్పుడు వారు ఎంతో మంది వ్యక్తుల్ని వాక్యం చెప్పడానికి ఆహ్వానించారు. ఒక ఆదివారం, ఒక వ్యక్తి వచ్చి నరకం అనే అంశమీద ప్రసంగించాడు. తర్వాతి ఆదివారంలో కూడ ప్రసంగీకుని అంశం "నరకం" అనేదే. వారిప్పుడు ఆ రెండవ వ్యక్తిని తమవద్ద పనిచేయమని కోరినారు. తర్వాత కొందరడిగారు, ఎందుకు వారు అలా అతన్ని యిష్టపడ్డారో అని. అప్పుడు వారన్నారు, "మొదటి ప్రసంగీకుడు ప్రజలు నరకానికెళుతున్నారు అంటూ ఎంతో సంతోషభరితంగా చెప్పినాడు. రెండవ వ్యక్తి, ప్రజలు

నరకానికి వెళుతున్నారు అంటు ఎంతో దుఃఖంతో చెప్పినాడు అందుకు ఆ ప్రసంగీకుని ఎన్నుకున్నారు” అని జవాబిచ్చారు.

“నరకం వైపునకు మొగ్గిన ప్రపంచంలో దుఃఖంలేని కళ్ళారిన సంఘం” అన్న ప్రసంగ అంశాన్ని నేను చూచాను. నిజమే మన చుట్టువున్న ప్రజలు నరకంలోకి దూసుకుపోతుంటే మనమేం పట్టించుకోకుండ ఉండగలమా? యేసు యెరూషలేము వైపుకు చూచాడు. అది ఆయనను తృణీకరించింది, ఆయనను సిలువవేయబోవునది, అంతే కాదు త్వరలో సర్వనాశనమయ్యేది – ఆయన కన్నీరు కార్చినాడు (లూకా 19:41–44; మత్తయి 23:37, 38). పౌలు కొరింథీ సంఘానికి ఉత్తరం వ్రాశాడు. ఆ సంఘంలో ఊహించతగిన ప్రతి సమస్యను అతడు గమనించినప్పుడు ఎంతగానో దుఃఖించాడు (2 కొరింథీయులకు 2:4). అతడు అడిగాడు, “ఎవడైనను తొట్రుపడెనా? నాకును మంట కలుగదా?” (2 కొరింథీయులకు 11:29బి).

నశించిపోయేవారిపట్ల మనం భారం కలిగియున్నామా? మనం నిజంగా బాధ్యత కలిగియున్నామంటే మనమెలాంటి సాకులు చెప్పకుండ వారికి సువార్తను తీసుకొనివెళతారు. యిక వారి నీరీక్షణ అదే (రోమీయులకు 1:16)!

**ముగింపు**

ఈ దుఃఖకరమైన సంఘటనలో ఎంతో విషాదకరమైన విషయమేమంటే, దానిద్వారా ఏమి నేర్చుకోకపోవడమే, చివరకు దానినుండి వచ్చినమేలేమి లేదు. 2 రాజులు 8–10 అధ్యాయం వరకున్న సారాశంనుండి మనం నాలుగు సత్యాలను త్రవ్వితీస్తాం: (1) *పరిస్థితులన్ని దేవుని వశములో ఉన్నాయి*: మనం నెమ్మది కలిగి జీవించాలి. (2) *దేవుని వాక్యం నిశ్చయమైంది*: మనమెంతో నమ్మికతోనుండవచ్చు. (3) *పాపమువలన వచ్చే ఫలితాలు భయంకరమైనవి:* మనమెంతో జాగ్రత్తగావుండాలి. (4) *మన హృదయాలు జాలితో స్పందించాలి*: మనం ఎంతో శ్రద్ధ చూపాలి.

యిక్కడ ప్రశ్నించుకోవలసిన విషయమేమంటే, మనం ఈ సత్యాలను నేర్చుకోబోతున్నామా? తెలుసుకున్నట్టయితే మన జీవితాలు ధన్యమవుతాయి.

---

సూచనలు

[1]కొన్ని ప్రాచీన ప్రతులలో “నీవు స్వస్థతపొందవు” అని ఉంది. అయితే “నీవు నిజానికి ఆరోగ్యవంతుడవగుదువనేది” సమయోచితమైనది (J. Robert Vannoy, notes on 2 Kings, *The NIV Study Bible*, ed. Kenneth Barker [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985], 537). [2]James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Second Kings*, James Burton Coffman Commentaries, The Historical Books, vol. 6 (Abilene, Tex.: A.C.U. Press, 1992), 100-102. [3]Warren W. Wiersbe, *Be Distinct* (Colorado Springs, Colo.: Victor, 2002), 61. [4]Coffman added that “even today, there is no such thing as a ‘kind’ war” (Coffman, 103). [5]Donald J. Wiseman, *1 and 2 Kings: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 214. [6]కొందరి అభిప్రాయామేమంటే, యిక్కడ హజాయేలునకు ఎలీషా నూనెతో అభిషేకించాడని, కాని అలాంటి సంఘటన జరిగినట్టు ఎక్కడ సూచనలు లేవు. యిక్కడ హజాయేలు అభిషేకించబడటం ఎలీషాతోనే అభిషేకం

పొందిన సందర్భమని అనగా "ప్రత్యేకించబడుట": అది మాటల రూపకంగా గాని (క్రియారూపకంగాగాని) ప్రభువు యొక్క ఉద్దేశాన్ని నెరవేర్చడానికి. [7]Wiseman, 214. [8]"రబ్బీల అలవాటు, పారంపర్యంగా కొన్నిసార్లు చెప్పబడి, 'అమిత్తయి కుమారుడైన యోనాను' " (సేవకుడుగా) చేసెను (G. Rawlinson, "2 Kngs," *The Pulpit Commentary*, vol. 5, *1 & 2 Kings*, ed. H. D. M. Spence and Joseph S. Exell [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950], 188). [9]"అంతా క్షేమమేనా?" (*shalom*) అని చెప్పడంలో యిరువురి మధ్య సభ్యత, సమాధానం చేకూర్చుకోడానికి చేయబడిన ప్రయత్నంలో వాడబడిన పదం అంటారు. కాని తర్వాత పదాలు కొంత అపహాస్యం చేస్తూ వాడబడ్డాయి అంటారు. [10]అక్కడ ప్రవక్త శిష్యుడొకడు, యెజెబెలును సమాధి చేయబడకూడదు గదా? అని చెప్పిన దానిని మరచిపోయాడు (చూడు 2 రాజులు 9:10).